TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 37 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.31.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## కాళేశ్వరంపై బీఆర్ఎస్‌ను కడిగేద్దాం..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరంపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను అసెంబ్లీ వేదికగా కడిగి పారేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంత్రులకు దిశా నిర్దేశం చేశారు. తద్వారా ఆ పార్టీని ఇరకాటంలో పడేయాలని ఆయన వారికి సూచించారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును ప్రవేశపెట్టకుండా చూడాలంటూ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హైకోర్టులో మధ్యంతర పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామంటూ న్యాయస్థానం తెలిపిన నేపథ్యంలో%ొ%ఒకరోజు ముందుగానే (ఆదివారం) సభలో కాళేశ్వరంపై చర్చించటం ద్వారా బీఆర్ఎస్‌కు ఎలాంటి అవకాశం లేకుండా చేద్దామంటూ మంత్రివర్గ సమావేశంలో సీఎం వ్యాఖ్యానించినట్టు సమాచారం.

ఒకవేళ సోమవారం హైకోర్టులో విచారణకు వచ్చినా, అప్పుడు ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందీ ఉండబోదంటూ ఆయన చెప్పినట్టు తెలిసింది. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఇదే అంశంపై ప్రధానంగా చర్చించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను%ొ%పీసీసీ కమిషన్ అంటూ బీఆర్ఎస్ ఎద్దేవా చేయటాన్ని క్యాబినెట్ తీవ్రంగా పరిగణించింది. టిట్ ఫర్ ట్యాట్ అనే పద్ధతిలో గులాబీ పార్టీ వైఖరిని శాసనసభలో ఎండగట్టాలని సీఎం ఈ సందర్భంగా మంత్రులకు చెప్పినట్టు సమాచారం. నివేదికలోని అంకెలు, సంఖ్యలు, గణాంకాలు, వాస్తవ పరిస్థితులను సూటిగా, స్పష్టంగా, ప్రజలకు అర్థమయ్యేలా విడమరిచి చెప్పాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆయన సూచించారు. సభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు పట్టుబడుతున్న బీఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగాలంటూ రేవంత్, తన మంత్రివర్గ సహచరులకు సూచించారు.

ఈ క్రమంలో ఆదివారం అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ నివేదిక రానుంది. ఆ ప్రతులను సభ్యులందరికీ పంపిణీ చేసి, అనంతరం చర్చను ప్రారంభించనున్నారు. అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై అసెంబ్లీలో తీర్మానించే అవకాశం ఉంది. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. మరోవైపు క్యాబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు, ఇటీవలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవ డంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలతోపాటు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజహరుద్దీన్, కోదండరాం పేర్లను క్యాబినెట్ ఆమోదించి, గవర్నర్‌కు సిఫారసు చేసింది. క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ సచివాలయంలో మీడియాకు వెల్లడించారు. 'కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక జీవో విడుదల చేస్తాం.

ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటాయి. 2018 పంచాయతీరాజ్ చట్టంలోని 285(ఏ) చట్టానికి సవరణకు ప్రతిపాదించాం. అలాగే 2019 మున్సిపల్ యాక్ట్‌లోని 50 శాతం సీలింగ్ ఎత్తేయడానికి తెచ్చిన ఆర్డినెన్స్‌ను శాసనసభలో ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకుంటాం. సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది%ొ%' అని వారు వెల్లడించారు. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాలపై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇటీవల భారీ విపత్తు వల్ల పంట, ఆస్తి, రహదారులకు పెద్ద మొత్తంలో నష్టం జరిగిందన్నారు. వీటన్నింటిపై చర్చించి సత్వరం చేపట్టాల్సిన పనులపై నిర్ణయం తీసుకోవడంతోపాటు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వివరించారు.

రాష్ట్రంలో గోశాల పాలసీ, దాని విధివిధానాలపై మంత్రివర్గంలో చర్చించినట్టు తెలిపారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు కొలిచే సాంకేతికత, తదితర అంశాలకు సంబంధించిన నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు మంత్రివర్గంలో ఆమోదం తెలిపారు. 2022–23 రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని మంత్రులు తెలిపారు. సీఎంఆర్ కింద ప్రభుత్వానికి 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యం రావాల్సి ఉందన్నారు. గత సర్కార్ హయాంలో జరిగిన అక్రమాలకు సంబంధించి విచారణ చేసి, అవసరమైతే మిల్లర్లపై పీడీ యాక్ట్ పెడతామని ప్రకటించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజహరుద్దీన్, కోదండరాం పేర్లను క్యాబినెట్ సిఫార్సు చేసిందని తెలిపారు. మత్స్య కార్మిక సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశమున్నందున పర్సనల్ ఇన్‌చార్జీలను నియమించనున్నట్టు పొంగులేటి, పొన్నం ఈ సందర్భంగా వెల్లడించారు.

## మాదకద్రవ్యాల కట్టడికి ప్రజా ఉద్యమం అవసరం




ఉస్మానియా యూనివర్సిటీ :అమృత్ తెలంగాణ: మాదకద్రవ్యాల కట్టడికి ఓ ప్రజా ఉద్యమం అవసరమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ లా విభాగం, విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా శనివారం ఓయూ దూరవిద్యా కేంద్రం ఆడిటోరియంలో "కంబాటింగ్ డ్రగ్ అబ్యూజ్ ఇన్ ఇండియా– లీగల్ అండ్ పాలసీ పర్‌స్పెక్టివ్" అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో కిషన్‌రెడ్డి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో ఏదైనా సాధించే దశకు చేరుకున్నామని, ఆపరేషన్ సిందూర్ ద్వారా సాంకేతికతలో మన సత్తా చాటామని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైతే ఏ సాంకేతికత, అభివృద్ధి మనల్ని కాపాడలేవని హెచ్చరించారు. యువతకు చట్టాలపై అవగాహన ఉన్నా మత్తు పదార్థాలకు బానిసలై నేరాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

సీబీఐ పూర్వ సంయుక్త సంచాలకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల కట్టడితో పాటు దేశంలో జరుగుతున్న నేరాల్లో దోషులకు శిక్షలు పడేందుకు న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ కలిసి పనిచేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, నేరాల సంఖ్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటి కట్టడిలో పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి పౌరుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం స్వల్పంగా అలవాటు చేసుకోవడం నుంచి క్రమంగా బానిసలుగా మారుతారని, ముందుగా కొంతే కదా అని తల్లిదండ్రులు పిల్లలకు అవకాశమిస్తే డ్రగ్స్ దిశగా వారి అలవాట్లు మారుతాయని హెచ్చరించారు.

విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ హరిచరణ్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ శపథం చేయాలన్నారు. 2047 నాటికి డ్రగ్స్ ఫ్రీ భారత్ దిశగా అడుగులు వేద్దామని, ఇందుకు కేంద్రం అవసరమైన చట్టాల రూపకల్పన, చర్యలు చేపట్టాలని కోరారు. ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి.నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ లా కళాశాల ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ అంశంపై సమాజంలో విస్తృత చర్చ జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఓయూ లా కళాశాల డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగంతో పాటు ఆధునిక సాంకేతికత తెచ్చిన అనేక సమస్యలు భారతీయ కుటుంబ వ్యవస్థకు సవాల్‌గా మారాయని చెప్పారు. ఓయూ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మత్తుపదార్థాల వినియోగం, పర్యవసానాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయ చరణ్, డాక్టర్ రత్నాకర్‌రావు, నల్లారి రాజేందర్, ఓయూ ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, సహా అధ్యాపకులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, పలు లా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాగంటి క్లాస్ అయినా మాస్ లీడరే



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఉండి ఇటీవల మరణించిన మాగంటి గోపీనాథ్ చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా..ఆయన ఆ నియోజకవర్గంలో మాస్ లీడర్‌గా పేరొందారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఆయన అకాల మరణం సభకు తీరని లోటు అని చెబుతూ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాసనసభ వర్షాకాల సమావేశాలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన శనివారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్‌రెడ్డి..మాగంటి గోపీనాథ్ మృతికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపీనాథ్ విద్యార్థిగా ఉన్న సమయంలోనే 1983 నుంచి టీడీపీలో చురుగ్గా ఉండేవారనీ, 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని గుర్తుచేశారు. 1987–88లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్‌గా, 1988–93 లో జిల్లా వినియోగదారుల ఫోరం బాధ్యులుగా సేవలందించారని తెలిపారు. సినీరంగంలో నిర్మాతగా రాణించారన్నారు. పార్టీలు వేరైనా మాగంటి గోపినాథ్ వ్యక్తిగతంగా తనకు మంచి మిత్రుడని చెప్పారు. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఘనత సాధించిన వారిలో ఆయన ఒకరని కొనియాడారు. ఆయన మృతి బాధాకరమని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ%ొ%గోపీనాథ్ మరణం దిగ్భ్రాంతికరమన్నారు. ఆయన మానవతావాది, మృదుస్వభావి, నిజాయితీపరుడు అని కొనియాడారు. ఆయన కుటుంబంతో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సభలో గోపీనాథ్ లేని లోటు కనిపిస్తోందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## యూరియా కొరతపై బీఆర్ఎస్ హల్‌చల్




హిమాయత్‌నగర్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర నిరసన తెలిపింది. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా సంచులతో నిరసన వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, టీ హరీశ్‌రావుతో పాటు ఆపార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అనంతరం అసెంబ్లీకి హాజరయ్యారు. బీఏసీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ కమిషనరేట్ వద్ద కేటీఆర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 'గణపతి బొప్పా మోరియా.. యూరియా ఏదయా%ొ%?' అంటూ నినాదాలు చేశారు.

ఎరువుల కొరతపై శాసనసభలో చర్చించి, రైతులను ఆదుకోవాలని కోరితే ప్రభుత్వం పారిపోతోందని విమర్శించారు. అసెంబ్లీ ముగిసిన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే టీ హరీశ్‌రావు కారులో బూర్గుల రామకృష్ణారావు భవన్ వరకు వెళ్లి, హఠాత్తుగా కారుదిగి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంవైపు పరిగెత్తారు. ఆయన వెంట మరికొందరు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. హరీశ్‌రావుతో పాటు ఆయన గన్‌మ్యాన్లు కూడా సెక్రటేరియట్‌వైపు పరుగులు తీసారు. అక్కడ పోలీసులకు హరీశ్‌రావుకు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం ఆయన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విధించే ఆంక్షలు, తమకు అడ్డుగా పెట్టే ఇనుపకంచెలను లెక్కచేయబోమనీ, రైతులకు అండగా ఉంటామని అన్నారు.

అంతకుముందు గన్‌పార్కు వద్ద కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై వేసింది పీసీ ఘోష్ కమిషన్ కాదనీ, అది కాంగ్రెస్ వేసుకున్న పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు. యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేండ్లలో ఎన్నడూ ఎరువుల కొరత లేదనీ, రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి రాలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ సంక్షోభంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తమకు అనుకూలంగా ఉండే ఒకటి, రెండు అంశాల పైనే మాట్లాడే ప్రయత్నం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా, అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామన్నారు. ఇప్పటికే అసమ్మతి ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని, స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఓట్ల చోరీని అడ్డుకుంటాం: రాహుల్ గాంధీ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రిగ్గింగ్ పాల్పడకుండా..ఇండియా బ్లాక్ కూటమి పోరాటం చేస్తుందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఈసీ ఓట్ల చోరీ ఉదంతాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఆయన ఓటర్ అధికార్ యాత్రకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ యాత్ర భోజ్‌పూర్ పరిధిలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాళ్లు మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని, హర్యానాలో అదే పని చేశారని, ఎంపీ ఎలక్షన్స్ కూడా ఓట్ల చోరీకి తెరలేపారని ఆరోపించారు. కానీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ తెరలేపారని, కానీ దాని మేము అడ్డుకుంటున్నామన్నారు.

అదే విధంగా తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. ఓటర్ అధికార్ యాత్రను చూసి బీజేపీ నేతలు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ యాత్రతో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం డీలాపడిపోయిందని సెటైర్లు వేశారు. వారు చేయగలిగినదంతా చేస్తున్నారు, మేము వాళ్లు చేసే ప్రతి పని మీద నిశితంగా దృష్టి సారిస్తున్నాము. వారు ఎంత ప్రయత్నించినా, వారు బీహార్‌లో తిరిగి అధికారంలోకి రాలేరు" అని యాదవ్ మీడియా సమావేశంలో అన్నారు.

రాహుల్ గాంధీ చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర 20 జిల్లాల్లో 1,300 కి.మీ.లకు పైగా ప్రయాణించి సెప్టెంబర్ 1న పాట్నాలో ముగుస్తుంది. పలు రోజుల నుంచి కొనసాగుతున్న యాత్రకు రోజురోజుకు ప్రజాదరణ పెరిగిపోతుంది. యాత్ర కొనసాగుతన్న ఆయా ప్రాంతాల ప్రజలు రాహుల్‌కు బ్రహ్మరథం పడుతున్నారు.

# కథలాపూర్ యూత్ కాంగ్రెస్ నియామకాలు.



కథలాపూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 30 కథలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా మనత్తుల కొమురయ్య, కో-కో ఆర్డినేటర్ గా పానుగంటి శ్యామ్ కుమార్ లను యూత్ కాంగ్రెస్ నాయకులు మను జైన్ నియమించారు. ఈ నియామకం పట్ల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శ్యామ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల విజయం కోసం పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ప్రచారంలో కృషి చేస్తామని తెలిపారు.


# జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బొద్దుల శివకుమార్.



బొద్దుల శివ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 30 తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రాయికల్ పట్టణానికి చెందిన బొద్దుల శివ కుమార్ ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంపై శివ కుమార్ తన నియామకానికి కృషి చేసిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, రాయికల్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కుక్క కాటుకు గురైన బాలుడు రేబిస్ వ్యాధితో మృతి.



ఇంద్రాల రక్షిత్

బీర్పూర్ అమృత్ తెలంగాణ ఆగస్టు 30 జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ కు చెందిన నాలుగేళ్ల ఇంద్రాల రక్షిత్ అనే బాలుడినీ , రెండు నెలల క్రితం కుక్క కాటుకు గురైనాడు, ఆ తర్వాత రేబిస్ వ్యాధి లక్షణాలతో బాధపడుతూ శనివారం సిద్ధిపేటలో మృతి చెందాడు. బాలుడు ఇంటి దగ్గర కుక్క కాటుకు గురై డ్రైనేజీలో పడటంతో కంటి వద్ద గాయపడ్డాడని, చికిత్స అనంతరం ఇంటికి తీసుకువచ్చినప్పటికీ, రెండు రోజుల నుంచి రేబిస్ లక్షణాలు కనిపించడంతో హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం.

# ఓటరు జాబితా పోలింగ్ స్టేషన్ల పై అవగాహన



డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితా పై సమావేశం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ 30 ఆగస్టు: జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ జాబితాపై అన్ని పార్టీల నాయకులతో సమావేశం జరిగింది. మండల ప్రత్యేక అధికారి నారాయణ, ఎంపీడీఓ మహమ్మద్ సలీం సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల గురించి నాయకులకు వివరించారు. పలు పార్టీల నాయకులు, సీనియర్ సహాయకులు లక్ష్మయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పుల సవరణకు చివరి తేదీ ఆగస్టు 31



ఓటర్ల జాబితా ప్రదర్శిస్తున్న కార్యదర్శులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 30: జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, యామపుర్, వేములకుర్తి, ఇబ్రహింపట్నం సహా పలు గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితాలను పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు తయారు చేసి కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు లేదా సవరణలు ఉంటే ఆగస్టు 31 లోపు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య గ్రామ పంచాయతీ కార్యాలయంలో అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు.

# అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ మీటింగ్



ఎఫ్ ఆర్ ఎస్ పై అవగాహన కల్పిస్తున్న ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శోభ రాణి

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 30 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో నాలుగవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఆర్ ఎస్ పై అవగాహన కల్పిస్తూ టి హెచ్ ఆర్ పోషణ్ ట్రాకర్ ఎన్ హెచ్ టి ఎస్ లలో ప్రతి నెల ఇన్ టైం లో అన్ని మాడ్యూల్స్ 100% పూర్తిచేస్తూ ప్రతినెలా నాలుగవ శనివారం ఈసీసీ ఈ డే నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు

# తిథి భోజన్ ద్వార మధ్యహ్నా భోజనం



ఇబ్రహీంపట్నం: అమృత్ తెలంగాణ ఆగస్టు 30 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లో పౌష్టికాహారం'' అందుతుంది. మండలం లోని కోమటికోండాపుర్ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల లో చదువుచున్న విద్యార్థులకు మధ్యాహ్నభోజనంలో మంచి పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందివ్వడం జరిగింది. పాఠశాలలో పనిచేసే హిందీ ఉపాధ్యాయురాలు రాణి తన జన్మదినం సందర్భంగా,తిథి భోజన్.కార్యక్రమం లో భాగంగా 60 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి వారిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లో ఒక్కొక్క పేరుతో అమలవుతుంది. కావున గ్రామంలోని ప్రజలు వారి పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర శుభ దినముల సందర్భంగా పాఠశాల కు కూరగాయలు, సీజనల్ పండ్లు, స్వీట్స్, పెరుగు అందివ్వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, విశాల్, నర్మద, రాణి లు పాల్గొన్నారు.

# పసుపు పంటను ఎన్ సి డి ఎక్స్ నుండి తొలగించాలని డిమాండ్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 30 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాశీరెడ్డి బస్కర్ రెడ్డి శనివారం అమ్మకపెట్ గ్రామంలో మాట్లాడుతూ, రైతులు పండించిన పసుపు పంటను ఎన్ సి డి ఎక్స్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ ట్రేడింగ్ ద్వారా కార్పొరేట్ శక్తులు మాయాజాలంతో రైతులు, వ్యాపారులు నష్టపోతున్నారని, గత సీజన్లో అవకతవకలు జరిగాయని,

నిజామాబాద్లో రూ.6 లక్షల బస్తాల నాసిరకం పసుపుతో మోసం చేశారని ఆరోపించారు.

# ముఖ్యమంత్రి వ్యక్తిగత సహా యకులు జైపాల్ రెడ్డి,ని పరామర్శించిన

జడ్పిటిసిల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



పరామర్శించిన దృశ్యం

మహబూబ్నగర్, ఆగస్టు 30 అమృత్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యక్తిగత సహాయకులు జైపాల్ రెడ్డి, తండ్రి రామచంద్ర రెడ్డి, మరణించిన విషయం తెలిసి వారి గ్రామం మహబూబ్నగర్ జిల్లా ఉప్పునూతల మండలం తిరుమాలాపూర్ గ్రామానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బాధిత జడ్పీటీసీ ఫోరం

మాజీ జిల్లా అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అన్న బావు సాటే 105 వ జయంతి వేడుకలు....

సమాజ సేవకునికి ఘనంగా సన్మానించిన మాదిగ యువజన సంఘం:..




డాక్టర్ సపా పండరి,ని సన్మానిస్తున్న సంఘం నాయకులు



అన్న బావు సాటేకు పూలమాల పూలమాల వేస్తూ SJWHRC రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ ఆగస్టు 30 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో అన్న బావు సాటె 105 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా,భాజా భజంత్రీల మధ్య మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల సమాజ సేవలో హైదరాబాదులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ సాప పండరి,కి మాదిగ యువజన సంఘం అధ్యక్షులు గోనేకర్ విట్టల్,సభ్యులు గోరేకర్ దేవ, వెన్నెల సతీష్, గోరేకర్ బాబు, భాస్కర్,లక్ష్మణ్,సాయినాథ్, భగవాన్,హేవన్, వడ్లూరి గంగాధర్, ఆనంద్,మాధు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సాహిత్య సామ్రాట్ అన్న బావు గారు శ్రామికుల కోసం, కార్మికుల కోసం చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉండే దత్త ప్రసాద్, సభ్యులు కస్తూరే పోశెట్టి,జంగ్మే దత్తాత్రి, చందనే విజయ్, ఉండే సునీల్, పలువురు నాయకులు, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు

# భద్రాచలం ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోవాలి

బొమ్మలరామారంఅమృత్ తెలంగాణ: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఎల్ హెచ్ పీఎస్ మండల అధ్యక్షులు ఇస్లావత్ కృష్ణ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని చీకటిమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. లంబాడాలు ఆదివాసులు అన్నదమ్ములుగా ఉండే మా మధ్య చిచ్చు పెట్టాలని తెల్లం వెంకట్రావు చూస్తున్నారని, ఈరోజు మీరు ఎమ్మెల్యే స్థాయిలో ఉన్నారంటే అది మేము వేసిన ఓట్లే అని గుర్తుపెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. ఆయన మాట్లాడిన మాటలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ యువజన శాఖ అధ్యక్షులు పరమేష్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ధీరావత్ రమేష్ నాయక్, మాలోత్ వినోద్ నాయక్, ఇస్లావత్ చత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం – విద్యార్థులకు కలెక్టర్ సందేశం






సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బోరజ్ మండలం, గిమ్మా ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం లో భాగంగా శనివారం గిమ్మ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యపరమైన అలవాట్లు చిన్న వయసులోనే అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. “మానసిక, శారీరక ఆరోగ్యం మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి,” అని తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు . ఈ సందర్భంగా ఈ రోజు టాపిక్ వ్యక్తిత్వ మానసిక వికాసానికి ప్రాధాన్యత లో భాగంగా ఆరోగ్యపరంగానే కాదు, వ్యక్తిత్వ వికాసం , మానసిక వికాసం కూడా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. “విద్యార్థులు పాఠశాలలో అభ్యాసించే ప్రతి విషయం, వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవకాశంగా మారాలన్నారు. సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, సామూహిక వ్యవహార శైలి వంటి అంశాలు మానసిక వికాసానికి మార్గం వేస్తాయి,” అని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యంపై ప్రదర్శనలు నిర్వహించగా, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసాలు, చర్చలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మజ, రిసోర్స్ పర్సన్ అజయ్, ఉపాధ్యాయులు,, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియారిటీ ప్రకారం ఎంపిక చేసుకున్న స్థానాలకు అవకాశం కల్పిస్తూ బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మండలాలలో క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అయిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు, మాస్టర్ బుక్ కీపర్ లు, పారాలీగల్ లు , మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్ లకు శనివారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరం లో బదిలీల ప్రక్రియ చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లాలోని 17 మండలాల్లో పనిచేస్తున్న 107 మంది క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి వారు ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం కాకుండా ,వారి స్వంత క్లస్టర్ పరిధికాకుండా వారి సీనియారిటీ ప్రకారం ఎంపిక చేసుకున్న స్థానాలకు అవకాశం కల్పిస్తూ బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది ఈ కౌన్సెలింగ్ లో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి , జిల్లా స్థాయిలో పనిచేసే ఏ.పి.యంహో లు పాల్గొనడంహొజరిగింది.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



మీడియాతో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



వర్షంతో పాడైన పంటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం న్యూస్ : జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉ ద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

# ముధోల్ అభివృద్ధి పనులపై సీబీఐ విచారణ జరపాలి......

**అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న మండల నాయకుడి పై చర్యలు తీసుకోవాలి.......**

**ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి డిమాండ్**



గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనుల పై విచారణ చేపట్టాలని అధికారులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

నిర్మల్ జిల్లా ముధోల్: ఆగస్టు 30 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలో గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ముధోల్ మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై సీబీఐ, విజిలెన్స్ విచారణ జరగాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, సీనియర్ నాయకుడు రావుల శ్రీనివాస్, దిగంబర్, డిమాండ్ చేశారు. చెరువుల మరమ్మత్తులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మొరం రోడ్లు, పీఏసిఎస్ ధాన్యం నిల్వ కేంద్రాలు, సిఆర్ఎఫ్ నిధులతో వేసిన బోర్లు, బాసర ట్రిపుల్ ఐటి, జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులో పెద్ద అవినీతి జరిగిందని, మండల నాయకుడు పెద్ద ఎత్తున పేదల అసైన్డ్ భూములను అక్రమంగా ఖబ్జాలు చేసి వందల ఎకరాల్లో భూములు అక్రమంగా సంపాదించుకొని పేదల పొట్ట కొట్టడంతో ఎందరో పేదలు రోడ్డున పడ్డారని వీటిపై తగిన విచారణ జరిపి పేద వారికి న్యాయం చేయాలని ఆ నాయకుడు అన్ని రంగాల్లో భారీ అవినీతికి పాల్పడి, పేద ప్రజల కోసం కష్టపడే వారిపై

నిందలు మోపుతున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఆ నాయకుడి అక్రమ సంపాదన ముధోల్ నియోజకవర్గ మండల ప్రజలందరికీ తెలుసు అని వారు ఆరోపించారు. “త్వరలోనే ఆధారాలతో మంత్రికి అధికారులకు ఫిర్యాదు చేస్తాం. విచారణ జరపకపోతే పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతాం” అని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

# వరద నష్టం నివారణ చర్యలు త్వరితగతిన చేపడతాం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచనలు ఇస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఏర్పడిన వరద నష్టాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సోన్ మండలంలో పర్యటించారు. ఇటీవల వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల వలన జరిగిన నష్టాలను అధికారులు ఇప్పటికే నష్ట నివారణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పంట నష్టం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశు కాపరులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు మరో షాక్



కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీ ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ చేరికలతో దూసుకుపోతున్న ఆడే గజేందర్, తలమడుగు మండలంలోని పల్లి (కే) బిఆర్ఎస్ నాయకులు, సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం పల్లి(కే) గ్రామానికి చెందిన10 మంది బి.ఆర్.ఎస్. నాయకులు బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఆధ్వర్యంలో నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం అభివృద్ధి చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు పల్లి కే లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా ఇస్తామని అలాగే గ్రామాభివృద్ధికి తన వంతు సాహకారం అందిస్తానని ఆడె గజేందర్ హామీ ఇచ్చారు. పల్లికి చెందిన చింతలపల్లి లింగారెడ్డి, కళ్లెం భూమారెడ్డి, ఆశా రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు పెద్ద స్వామి, రజక సంఘం అధ్యక్షుడు అశోక్, మాల సంఘం అధ్యక్షుడు రమేష్, మాధవ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాజీ సభ్యులు గోక గణేష్ రెడ్డి, బొల్లారం బాబన్న, మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్, రాజారెడ్డి,పోతారెడ్డి, సంజీవ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బోథ్ పట్టణ కేంద్రంలోని వివిధ వినాయక మండపాలను దర్శించుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బోథ్ పట్టణ కేంద్రంలో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయా మండపాల నిర్వాహకులు ఆడే గజేందర్ ని ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించుకుని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు వివిధ మండపాల నిర్వాహకులు , యువకులు పాల్గొన్నారు



వినాయకుడిని దర్శించుకున్న ఆడే గజేందర్

## గణేష్ శోభాయాత్ర మార్గంలో జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ శోభాయాత్ర సాగబోయే ప్రధాన రూట్‌ను,రహదారి మరమ్మతు పనులు,అలాగే బంగల్ పేట్ చెరువు వద్ద ఉన్న నిమజ్జన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు. శోభాయాత్ర దారిలో కాంట్రాక్టర్లు చేపడుతున్న బారికేడింగ్ పనులు, రహదారి మరమ్మతు పనులు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు బారికేడ్లు సరిగా ఏర్పాటు కావాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా,శోభాయాత్రలో భారీగా జనసమ్మర్ధం ఏర్పడే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించేలా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలని, పలు కీలక జంక్షన్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

" నిమజ్జన ఘాట్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. కాబట్టి అక్కడ పటిష్టమైన బారికేడ్లు, లైటింగ్, డ్రొన్ ప్రూఫ్ జాకెట్లు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఇళ్లలోకి చేరిన వరదను పరిశీలిస్తున్న దస్తూరాబాద్ తాసీల్దార్ బత్తుల విశ్వంభర్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజకవర్గ న్యూస్ భారీ వర్షం లో దస్తూరాబాద్ మండల్ బుట్ట పూర్ గ్రామంలో ఇళ్లలో చేరిన వరదను పరిశీలిస్తున్న తాసిల్దార్ బత్తుల విశ్వంభర్ మాట్లాడుతూ జాగ్రత్త ఉండాలని సూచనలు చేశారు

# తగ్గని బాసర గోదావరి ఉధృతి..




ముధోల్ .అమృత్ తెలంగాణ: భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో బాసర గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో శనివారం కూడా బాసరవాసులకు ఇబ్బందులు తప్పలేదు. గత నాలుగు రోజులుగా వర్షాలు విస్తారంగా కురవటంతో పాటు మహారాష్ట్రలో వర్షాలు భారీగా కురిసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడి ప్రాజెక్టులు నిండిపోయాయి. ఈ క్రమంలో ప్రాజెక్టుల గేట్లు త్తివేయడంతో గోదావరి ఉధృతంగా గత మూడు రోజులుగా ప్రవహిస్తోంది. ఆలయ పరిసరాల వరకే శుక్రవారం నీళ్ళు చేరిన విషయం తెలిసిందే. శనివారం వరకు వరద ఉధృతి పెరగడంతో జ్ఞాన సరస్వతి ఆలయ ముందర ఉన్న వ్యాస మహర్షి ఆలయం వరకు, అలాగే రెండవ ఆలయ అర్చిగేటు వరకు, ఇటు గోదావరి నుండి వంద గదుల భవనం వరకు భారీగా వరద నీరు చేరింది. ఉధృతి పెరగటంతో స్థానికులు ఆందోళన చెందారు. గత మూడు రోజులుగా ఆలయ పరిసరాల్లో ఉన్న లాడ్జిలు, నివాస గృహాలు, ఆలయం ముందరన్న వ్యాపార దుకాణాలు నీట మునిగాయి. తాజాగా శనివారం మరింత ఉధృతి పెరగటంతో జనాలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి స్థానికులు మత్సకారుల సహకారంతో తెప్పలను ఉపయోగిస్తున్నారు. ఇంటి సరుకులు తేవటానికి కుడా తెప్పలను ఉపయోగించుకుంటున్నారు. దీనికి తోడు ఆలయ పరిసరాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు నీట మునగాయి. దీంతో విద్యుత్ సరఫరాను నిలిపివేయడానికి ఎస్డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో వెళ్ళి విద్యుత్ సిబ్బంది విద్యుత్ ను నిలిపివేశారు. దీంతో నీట మునిగి, ఇంట్లో ఉన్నా వారు నీటి సమస్యను ఎదుర్కుంటున్నారు. ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలతో అక్కడి ప్రాజెక్టులు నిండిపోవడంతో విడతల వారిగా గేట్లు ఎత్తివేయడంతో బాసర గోదావరి ఉధృతి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఉధృతి ఆదివారం వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

## పాత పెన్షన్ విధానం వెంటనే పున:రుద్ధరించాలి..



బజార్ హాత్నూర్ .అమృత్ తెలంగాణ: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని టిఎస్ సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో టీఎస్ సిపిఎస్ఈయూ ఆధ్వర్యంలో గోడ పత్రులను విడుదల చేశారు. ఈ సందర్భంగా టిఎస్ సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ, సంఘం ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన పోరాట సభ నిర్వహించడం జరుగుతుందని, పెన్షన్ ప్రభుత్వాల దయాధాక్షిణ్యం కారాదు, పెన్షన్ ఉద్యోగి హక్కు –భిక్ష కాదన్నారు. సెప్టెంబర్ 1 సోమవారం ఉదయం 11గంటలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యలయం ముందు టీజిఈజెఏసి తో కలసి శాంతియుత నిరసన ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారులు, పెన్షనర్స్, కార్మికులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమం విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సుకుమార్, అభిలాష్, అనిల్ కుమార్, అశ్విన్, మీనాక్షి, అమోల్, మహేష్, భరత్, హరికిరణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్, జీవన్, పుండాలిక్, కపిల్, సంతోష్, మహేందర్, చందన్ బాబు, ప్రకాష్, రాజు, కాంతం, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్ధం కాని సందిగ్దంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాద్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

## టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!




నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

## చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్ధాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నాం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్ధాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టదరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com